# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 74 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 13-6 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


- అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం
- టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- మృతుల్లో మాజీ సీఎం విజయ్ రూపానీ
- కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడి
- 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయిన విమానం
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ పాటు ఒక కెనడా వాసి

## విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం





**గాంధీనగర్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్‌ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది

-మిగతా 2 లో




## ఆర్థిక భద్రతలో సీఎలదే కీలక పాత్ర

- మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్**
దేశ ఆర్థిక ఆరోగ్య భద్రతను చార్టెడ్ అకౌంట్లు సమర్థంగా నిర్వహిస్తున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. జాతీయ స్థాయి సిఏ విద్యార్థుల సదస్సులో భాగంగా ముఖ్యోపన్యాసం ఇచ్చారు.

-మిగతా 2 లో



## విమాన్న ప్రమాదం తో మోడీ దిగ్భ్రాంతి

- కేంద్రమంత్రి అమిత్ షా, రామ్మోహన్‌లతో ఆరా
- తక్షణం వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆదేశం

**న్యూఢిల్లీ,**
గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం

-మిగతా 2 లో

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

### 36మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు


- పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్
- ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి

**హైదరాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్




రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది.

-మిగతా 2 లో



## విమాన దుర్ఘటన మహా విషాదం

- ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా
- దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు
- కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**అహ్మదాబాద్,**
అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక


-మిగతా 2 లో

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

- మెడికల్ కాలేజీ హాస్టల్ భవన పునర్నిర్మాణం
- ప్రమాదంలో రమేశ్ అనే వ్యక్తి మృత్యుంజయుడు
- టాటా గ్రూప్ సంస్థ ప్రకటన విడుదల

**అహ్మదాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై టాటా గ్రూప్ స్పందించింది. ఈ విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఆ యా కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని వెల్లడించింది. ఆసుపత్రిలో

-మిగతా 2 లో




## ట్రంప్ గోల్డ్‌కార్డు వెబ్‌సైట్ ప్రారంభం

- అధికారికంగా పేర్ల రిజిస్ట్రేషన్‌కు ఆహ్వానం
- 50 లక్షల డాలర్లతో గ్రీన్‌కార్డుకు రాచమార్గం



**వాషింగ్టన్**
ఎంతోకాలంగా ఊరిస్తూ వస్తున్న గోల్డ్ కార్డు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన వెబ్‌సైట్‌ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ప్రారంభించారు. విదేశీ వలసదారులు అమెరికా

-మిగతా 2 లో

## ప్రమాదం పై సీఎం రేవంత్ రెడ్డి విచారం

**హైదరాబాద్,జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



## మృత్యుంజయుడిగా బయటపడ్డ రమేష్ కుమార్

### విమాన ప్రమాద ఘటనలో ఒకేఒక్కడు

**అహ్మదాబాద్**
అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఒకే ఒక్కడు బతికాడు. అతను మృత్యుంజయుడిగా నిలిచాడు. విశ్వాస్ కుమార్ రమేష్ లండన్ వెళుతున్న ప్రయాణికుల్లో బతికి బయటపడ్డాడు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా

-మిగతా 2 లో



# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు



అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు- పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు- చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

## విమాన దుర్ఘటన మహా విషాదం

(మొదటి పేజీ తరువాయి)

విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘనట చోటు- చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు- తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే మృతుల సంఖ్యలను కనుగోనవలసి ఉందిని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉన్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటన స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం అన్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు.

### మృత్యుంజయుడిగా బయటపడ్డ
## రమేష్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)



విమానం కొన్ని సెకెన్లలోనే కూలిపోయిన సంగతి తెలిసిందే. మొత్తం 242 మంది ప్రయాణికులతో వెళ్తున్న విమానం ఒక్కసారిగా కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. భారీ ప్రాణనష్టం సంభవించింది. ఈ విమానంలో ప్రయాణిస్తున్న అందరూ ప్రాణాలు కోల్పోయారని వార్తలు వచ్చాయి. అయితే ఒక్క వ్యక్తి అంత పెద్ద దుర్ఘటన నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. అంత పెద్ద ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఆ వ్యక్తి పేరు విశ్వాస్ కుమార్ రమేష్. భారత సంతతికి చెందిన ఇతడికి బ్రిటన్ పౌరసత్వం ఉంది. భారత్‌లో ఉంటున్న తన కుటుంబ సభ్యులను కలిసేందుకు అతడు ఇటీవల ఇక్కడి వచ్చాడు. తిరిగి లండన్ వెళ్లేందుకు ఎయిరిండియా విమానం ఎక్కాడు. అతడు తన సోదరుడితో కలిసి ప్రయాణిస్తున్నాడు. ఆ సోదరుడి ఆచూకీ మాత్రం ఇప్పటివరకు లభ్యం కాలేదు. విశ్వాస్ ఎయిరిండియా విమానంలో సీట్ నెంబర్ 11ఆలో కూర్చుని ప్రయాణిస్తున్నాడు.హాస్పిటల్‌లో చికిత్స అనంతరం స్పృహలోకి వచ్చిన విశ్వాస్ ప్రమాదం తర్వాత తన పరిస్థితిని వివరించాడు. నాకు స్పృహ వచ్చే సరికి నా చుట్టూ మృతదేహాలున్నాయి. నాకు చాలా భయం వేసింది. నేను పైకి లేచి పరిగెత్తాను. ఎక్కడ చూసినా విమానం శిథిలాలే కనబడ్డాయి. నన్ను ఎవరో పైకి పట్టుకుని ఆంబులెన్స్ ఎక్కించి హాస్పిటల్‌కు తీసుకొచ్చారని తేరుకున్న తరవాత వివరించాడు.

### ట్రంప్ గోల్డ్‌కార్డు
## వెబ్‌సైట్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)



ప్రభుత్వానికి 50 లక్షల డాలర్లు(దాదాపు రూ. 43 కోట్లు) చెల్లించడం ద్వారా అమెరికా పౌరసత్వాన్ని పొందేందుకు మార్గాన్ని ఏర్పాటు చేసుకోవడమే ఈ గోల్డ్ కార్డు ఉద్దేశం. ప్రపంచంలో ఎక్కడా లేని అత్యంత గొప్ప దేశానికి, మార్కెట్‌కు దారి చూపించే అద్భుత ప్రయాణం సాగించేందుకు ఎక్కడ సంతకం చేయాలని వేలాదిమంది తనను అడుగుతున్నట్లు ట్రంప్ తన ట్రూత్ పోస్టులో పేర్కొన్నారు.

**దరఖాస్తు ఎలా?**

ట్రంప్ కార్డుపై ఆసక్తి ఉన్న వారిని మాత్రమే వెబ్‌సైట్ అనుమతిస్తోంది. అభ్యర్థి తన పేరు, మతం, చిరునామాను రిజిస్టర్ చేసుకోవలసి ఉంటుంది. trumpcard.gov పేరుతోఉన్న ఈ కొత్త వైబ్‌సైట్‌లో బంగారు రంగు కార్డు నమూనాను ఉంచారు. కార్డుపైన 5 మిలియన్ డాలర్లని అంకె ముద్రించారు. యూరప్, ఆసియా(పశ్చిమాసియాతో సహా), ఉత్తర అమెరికా, ఓషియానియా, మధ్య అమెరికా, దక్షిణ అమెరికా, కరీబియన్, ఆఫ్రికా వంటి 8 ప్రాంతాల నుంచి మాత్రమే దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

### ఆర్థిక భద్రతలో
## సీఎలదే కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. సిఎ అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది జాతి నిర్మాణంలో భాగస్వామ్యం అన్నారు. మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి. -టెక్నాలజీ, ఆటోమేషన్ వేగంగా మారుతున్న ఈ యుగంలో నైతికతకు కట్టు-బడి ఉండే అవసరం మరింత పెరిగింది. మీరు చేసే ప్రతి పని నిజాయితీ, సమన్యాయం, బాధ్యతను ప్రతిబింబించాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్ తెలంగాణను ప్రపంచ పటంలో నిలపాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం అనేక మెగాపథకాలపై దృష్టిసారించినట్లు- భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌ను చార్టెడ్ అకౌంట్లకు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పార్క్‌ల ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. తెలంగాణ ఈ రోజు దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ- పడుతోంది. రీజినల్ రింగ్ రోడ్, మూసీ రివైటలైజేషన్, ఫ్యూచర్ సిటీ- ప్రాజెక్టుల వంటి యోచనలతో తెలంగాణ అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలుస్తోంది,' అని డిప్యూటీ- సీఎం వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు భట్టి విక్రమార్క జ్ఞానాన్ని, నైతికతను రెండు చేతుల్లో పట్టు-కొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చార్టెడ్ అకౌంట్ల కృషి తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యం కావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

### విమాన ప్రమాదం తో
## మోడీ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

### తెలంగాణలో భారీగా
## ఐఎఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీగా జె.శంకరయ్యను నియమించింది. తెలంగాణ భవన్ ముఖ్య కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బదిలీ చేసింది. సమాచార కమిషన్ సెక్రటరీగా భారతీ లకపతినాయక్‌ను నియమించింది. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డిని బదిలీ చేసింది. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీగా రాజీవ్‌గాంధీ హనుమంతును నియమించింది. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ నవీన్ నికోలస్‌ను బదిలీ చేసింది. ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కె. శివకుమార్ నాయుడును నియమించింది. ఇక సాధారణ పరిపాలన శాఖ సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మీని బదిలీ చేసింది. జి. సృజనకి మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయ, సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్. శివశంకర్‌ను నియమించింది.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నీ భరిస్తామని టాటా గ్రూప్ సంస్థ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ భవనాన్ని పునర్నిర్మిస్తామని వెల్లడించింది. ఈ మేరకు గురువారం టాటా గ్రూప్ ఎక్స్ వేదికగా స్పందించింది. మరోవైపు ఈ ప్రమాద ఘటన నుంచి ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు. 11ఏ సీటు- ప్రయాణికుడు రమేశ్ బతికారన్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడిన రమేశ్ బిశ్వాస్‌కు ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని వివరించారు. ఈ ప్రమాద మృతుల సంఖ్యపై ఇప్పడే తామేమీ చెప్పలేమన్నారు. నివాస ప్రాంతంలో విమానం కూలినందున మృతుల సంఖ్య ఎక్కువే ఉండ వచ్చని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ అభిప్రాయపడ్డారు. జూన్ 12వ తేదీ మధ్యాహ్నం 1.39 గంటలకు అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని నిమిషాలకే ఆ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 241 మంది మరణించారు. వీరిలో 229 మంది ప్రయాణికులు, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. న్యూఢిల్లీ నుంచి వయా అహ్మదాబాద్ మీదగా లండన్‌కు ఈ విమానం వెళ్తోంది. మరోవైపు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఈ ఘటన జరిగిన వెంటనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రామ్మోహన్ నాయుడులు వేర్వేరుగా అహ్మదాబాద్‌కు చేరుకుని ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు.

## 2025 జూన్ 13, శుక్రవారం తెలుగు పంచాంగం




మాసం -పక్షం
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
చతుర్థి: జూన్ 12, మధ్యాహ్నం 11:03 నుండి జూన్ 13, మధ్యాహ్నం 10:59 వరకు
పంచమి: జూన్ 13, మధ్యాహ్నం 10:59 నుండి జూన్ 14, మధ్యాహ్నం 10:56 వరకు
నక్షత్రం
ఉత్తరాషాఢ: జూన్ 12, రాత్రి 10:55 నుండి జూన్ 14, ఉదయం 1:55 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:46
సూర్యాస్తమయం: సాయంత్రం 6:47
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: రాత్రి సుమారు 12:05 (13 జూన్)
చంద్రాస్తమయం: రాత్రి 1:40 (14 జూన్)
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:08 AM - 4:56AM
అభిజిత్ ముహూర్తం: 11:50AM - 12:42PM
అమృతకాలం: రాత్రి 8:12 PM - 10:00PM
అశుభ సమయాలు
రాహుకాలం: 1:53 PM - 3:30PM
యమగండం: 9:00 AM - 10:38 AM
గులిక కాలం: 12:17 PM - 1:54 PM
దుర్ముహూర్తం: 12:19 PM - 1:11 PM & 3:02 PM - 3:54 PM
వర్జ్యం: 8:12 PM - 10:00 PM

# అమ్మ మాట.. అంగన్వాడి బాట

### సూర్యతండ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన అమ్మ మాట.. అంగన్వాడి బాట కార్యక్రమం సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సూర్యతండ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాల గురించి సూపర్వైజర్ చిట్టెమ్మతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ వార్షిక సంవత్సరం మూడు సంవత్సరాలు పూర్తయిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రానికి పంపించేందుకు ఉచితంగా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ పుస్తకాలను అందజేశారు. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను ఆటపాటల ద్వారా అందించే అవకాశాన్ని తల్లులకు వివరించారు. అంగన్వాడి కేంద్రంలో నూతనంగా మెనూలో మార్పులు చేపట్టారు. ఈ రోజు పిల్లలకు, గర్భిణీ మహిళలకు, బాలింతలకు ఎగ్ బిర్యానీ అందించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ డానియల్,సంబంధిత సూపర్వైజర్ చిట్టెమ్మ,రేణుకా, ఏఎన్ఎం పార్వతి,పల్లె డాక్టర్ సోనీ, దస్లీ, సువర్ణ, సుజాత, లలిత, లక్ష్మి,గ్రామ పంచాయతీ సెక్రెటరీ పద్మ సహా గ్రామస్తులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో 117 కొత్త కేసులు నమోదు..

### -మూడు మరణాలు

**హైదరాబాద్,**
దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గత 24 గంటల్లో 117 మందికి పాజిటివ్‌గా తేలింది. దీంతో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7,154కి ఎగబాకింది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం . కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 2,165 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 1,281 కేసులు, పశ్చిమ బెంగాల్‌లో 747, ఢిల్లీలో 731, మహారాష్ట్రలో 615 కేసులు, కర్ణాటకలో 467, ఉత్తరప్రదేశ్‌లో 231, ఉత్తరప్రదేశ్‌లో 227 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. గత 24 గంటల్లో మూడు మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో ఇద్దరు, మధ్యప్రదేశ్‌లో ఒకరు మరణించారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 77కి ఎగబాకింది. ఇక ఇప్పటి వరకూ 9,556 మంది కరోనా నుంచి కోలుకున్నారు.

# రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**గణపురంజూన్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గణపురం మండలంలోని లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లును అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియను పర్యవేక్షించిన ఆయన, రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడటానికి కీలక ఆదేశాలు జారీ చేశారు తనిఖీలో భాగంగా, ధాన్యం అన్‌లోడింగ్‌ను వేగవంతం చేయాలని మిల్లు యజమానులను ఆదేశించారు. ముఖ్యంగా, రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించిన “ట్యాబ్ ఎంట్రీ” ప్రక్రియను పూర్తిగా , సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) సరఫరా కోసం వెంటనే ధాన్యం మిల్లింగ్ ప్రక్రియను ప్రారంభించాలని మిల్లు యజమానులకు సూచించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతిపత్రం అందజేసిన కుల సంఘాల నేతలు



**షాద్ నగర్, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో స్టేడియం వద్ద హిందు స్మశాన వాటిక ప్రహరీ గోడ ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోవడం జరిగింది,కావున ఇట్టి స్మశాన వాటిక యొక్క గోడను పునర్నిర్మానంకై కొరకు ప్రభుత్వ నిధులు సమకూర్చి నిర్మాణం చేయగలరని వినతిపత్రం అందజేసిన పట్టణ ఆర్యవైశ్య సంఘం, బ్రాహ్మణ సమఖ్య, మార్వాడి సంఘం, రెడ్డి సంఘం, పద్మశాలి సంఘం షాద్ నగర్ ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు.

# విద్యతోనే “పేదరిక నిర్మూలన సాధ్యం..

- -షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్.
- -విద్యపైనే ప్రత్యేక దృష్టి పేద విద్యార్థులకు విద్యను అందించడమే లక్ష్యం.
- -పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే పాఠశాలకు పాఠ్యపుస్తకాలు దుస్తులు
- -షాద్ నగర్ పట్టణంలో భవిష్యత్తు తరాలకు విద్యను అందించడమే లక్ష్యంగా కళాశాల నిర్మాణం..
- -ప్రైవేటు పాఠశాలలో 10 అక్షరాలు చెప్పిన అంతే ప్రభుత్వ పాఠశాలలో రెండు అక్షరాలు నేర్చుకున్న అంతే..
- -ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..
- -షాద్ నగర్ పట్టణంలోని కుంటబడి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందజేసిన ఎమ్మెల్యే..



**షాద్ నగర్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఎవరైనా ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతోన మాత్రమే సాధ్యమవుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు నేటి నుండి ప్రభుత్వ పాఠశాలలో బడులు తెచ్చుకున్న సందర్భంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కుంటబడి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే పాఠశాలకు విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులను పాఠశాలకు చేర్చిందని ఇది విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు షాద్నగర్ పట్టణంలో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కళాశాల నిర్మాణం కూడా జరుగుతుందని ఇది అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిర్మాణం జరుగుతుందన్నారు హైదరాబాదు లాంటి ప్రాంతాలకు వెళ్లకుండా షాద్ నగర్ పట్టణంలోని ఒక మహత్తరమైన కార్యక్రమంలగా కొనసాగిస్తున్నామన్నారు ఇక విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని అప్పులు చేసి ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నారని కాబట్టి ప్రైవేటు పాఠశాలలో పది అక్షరాలు నేర్చుకున్న అంతే ప్రభుత్వ పాఠశాలలో రెండు అక్షరాలు నేర్చుకున్న దానితో సమానమని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నరు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని కాబట్టి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బడులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలికారు తిరిగి ఎమ్మెల్యే కూడా విద్యార్థులపై పూలు చల్లుతూ ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల విద్యాధికారి మనోహర్ పాఠశాల హెడ్మాస్టర్ భాగ్యమ్మ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ చెంది తిరుపతిరెడ్డి,అగ్గనూర్ బస్వం, ఇబ్రహీం, ఖదీర్, తుపాకుల శేఖర్, అర్జున్ లక్ష్మణ్, దిలీప్ ,రాజేష్ గౌడ్,మాధువలు,శ్రీనివాస్, కొమ్మ కృష్ణా, జంగారి రవి లింగారెడ్డి గూడ అశోక్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల సంకల్పం

### -అభివృద్ధి దిశగా ముందడుగు



**ఆమనగల్లు, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు మున్సిపాలిటీ బీజేపీ పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి అధ్యక్షతన, బీజేపీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా కార్యశాల సమావేశం నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ఆధ్వర్యంలో ‘వికసిత్ భారత్ కా అమృత్ కాల్’ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లా బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లలో దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించిందని పేర్కొన్నారు. నేషనల్ హైవేలు, రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, నిరుద్యోగ పరిష్కారం, రక్షణ రంగం, ఉత్పత్తి రంగాల్లో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించారు. భారతదేశం 2047 నాటికి ‘వికసిత్ భారత్’గా ఎదగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని, మోదీ నాయకత్వాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మాజీ జెడ్పిటిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండె హరిప్రసాద్, ఆమనగల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ రాంపాల్ నాయక్, దుర్గయ్య, కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ, నాగర్ కర్నూలు జిల్లా బీజేపీ పార్టీ కౌన్సిల్ నంబర్ చెక్కల లక్ష్మణ్, నాగర్ కర్నూలు పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ప్రవీణ్ రెడ్డి, జగన్ రెడ్డి, నరేంద్ర రాథోడ్, పాషా బాయ్, పారేస్ యాదవ్, యాదయ్య యాదవ్, రేవల్లి కృష్ణ, కేశవులు, వడ్డె రాజు, పాపయ్య, పెద్దయ్య, రాజశేఖర్, సందీప్, చెక్కల సాయి, సాయిబాబా, నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా బంద్




**యాచారం,జూన్ 12( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
విద్యుత్ వినియోగదారులకు మీరాన్ పేట్ 33కే.వి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11. కే. వి. కుర్మిద్ద ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమత్తులు (మెంటెనెన్స్) మరియు చెట్ల కొమ్మల తొలగించడం కార్యక్రమం ఉండటం వలన ఈ రోజు ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు 11 కే. వి. కుర్మిద్ద ఫీడర్ పరిధిలో ఉన్న కుర్మిద్ద గ్రామం మరియు అనుబంధ గ్రామాలు అయిన మంగలి గడ్డ తండా, మర్ల కుంట తండా లో ఉన్న గృహాలకు, కోళ్ల ఫారాలకు, వ్యాపార సముదాయాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం విద్యుత్ శాఖ ఏడీఈ సీతారాములు మరియు యాచారం ఏఏఈ శ్రీనివాస్ మీడియాకు ఒక ప్రకటన లో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు ఇట్టి విషయాన్ని గమనించి మా సిబ్బందికి మాకు సహకరించగలరని వారు ఒక ప్రకటన లో తెలిపారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ శ్రీధర్



**హైదరాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర సామాజిక సంక్షేమ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ శ్రీధర్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను గురువారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, అభినందనలు తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి,ప్రభుత్వ సంక్షేమ విధానాల అమలు,ఆర్థిక సాధికారత వంటి కీలక అంశాలపై ఆలోచనాత్మక చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

# రుద్రాస్త్ర పరీక్షలు విజయవంతం

**న్యూఢిల్లీ జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్‌లో నిర్వహించిన హైబ్రిడ్ వీటీఓఎల్ యూఏవీ రుద్రాస్త్ర పరీక్షలు విజయవంతమయ్యాయి. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ఎస్‌డీఏఎల్) గురువారం వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ మానవ రహిత గగనతల వాహనం (యూఏవీ) అసాధారణ పనితీరును కనబరచింది. భారత సైన్యం నిర్దేశించిన అన్ని కార్యకలాపాల పరామితులకు అనుగుణంగా పని చేసింది. వెర్టికల్ టేకాఫ్, ల్యాండింగ్ (వీటీఓఎల్) సామర్థ్యాలు సహా, లక్ష్యాన్ని అత్యంత కచ్చితంగా ఛేదించడం, మిషన్ ఫ్లెక్సిబిలిటీ వంటి అన్ని అంశాల్లో విజయవంతమైంది.రన్‌వే అవసరం లేకుండానే నిలువుగా ఎగరగలిగే, భూమిపైకి దిగగలిగే సామర్థ్యాన్నే వీటీఓఎల్ అంటారు. రుద్రాస్త్ర తనకు నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించిన తర్వాత తాను ప్రారంభమైన చోటుకు తిరిగి సురక్షితంగా వచ్చింది. లక్షిత ప్రాంతంలో సంచరించే సామర్థ్యం సహా మొత్తం పరిధి 170 కి.మీ. దాటింది. ఇది సుమారు 1.5 గంటలపాటు ఆకాశంలో ఎగరగలదని అంచనా. ప్రెసిషన్ గైడెడ్ యాంటీ పెర్సనల్ వార్‌హెడ్‌ను విజయవంతంగా మోహరించడం ఈ పరీక్షలో చెప్పుకోదగ్గ ముఖ్యాంశం.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

### – జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్

**వనపర్తి,జూన్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ తో భాగస్వామ్యం కలిగి ఉంది.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జే ఆర్ సి ) భారతదేశంలోని అతిపెద్ద బాలల హక్కుల నెట్‌వర్క్ , రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి ,జోగులాంబ గద్వాల ,మహబూబ్నగర్ జిల్లాలో బాల కార్మిక వ్యతిరేక ప్రచారానికి నాయకత్వం వహిస్తోంది. జాతీయ స్థాయిలో బాల కార్మిక నిర్మూలన మిషన్‌ను ప్రారంభించాలని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్( జే ఆర్ సి ) డిమాండ్ చేస్తోందనీ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల వరకు ఉచిత,నిర్బంధ విద్య, రక్షించబడిన పిల్లల కోసం ప్రత్యేక పునరావాస నిధిని ఏర్పాటు చేయాలి ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వనపర్తి ,జోగులాంబ గద్వాల ,మహబూబ్నగర్ జిల్లాలో బాలల హక్కుల రక్షణ,ప్రచారం కోసం పనిచేస్తున్న రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ,జిల్లా పరిపాలన యంత్రాంగం సమన్వయంతో అవగాహన కల్పించడం ద్వారా బాల కార్మిక రహిత వనపర్తి ,జోగులాంబ గద్వాల ,మహబూబ్నగర్ కల త్వరలో సాకారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. జిల్లా యంత్రాంగం మద్దతుతో గత సంవత్సరం 162 రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించి 330 మంది పిల్లలను దోపిడీ కార్మిక పద్ధతుల నుండి రక్షించామని ఆ సంస్థ నివేదించింది. బాల కార్మిక వ్యతిరేక అవగాహన పెంచడానికి జిల్లా అంతటా బహుళ కార్యక్రమాలు జరిగాయి, ఈ సందర్భంగా సమాజం నుండి ఈదురచారాన్ని నిర్మూలించడానికి ప్రజలు తమ నిబద్ధత తో ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ బాల కార్మిక




వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, జిల్లాలో అనేక మంది పిల్లలను రక్షించారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా జిల్లా స్థాయి బాల కార్మిక టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేయడం ద్వారా జాతీయ స్థాయిలో బాల కార్మిక నిర్మూలన మిషన్‌ను ప్రారంభించాల్సిన తక్షణ అవసరాన్ని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ డిమాండ్ చేస్తోంది. 18 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి బిడ్డకు ఉచితగా తప్పనిసరి విద్యను నిర్ధారించడం యొక్క ప్రాముఖ్యతను ఇది నొక్కి చెప్పింది శ్రమ నుండి రక్షించబడిన పిల్లల కోసం ప్రత్యేక పునరావాస నిధిని ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చింది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భారతదేశంలోనే అతిపెద్ద ఎన్జీవో ఉంటుంది నెట్‌వర్క్ .రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ లో భాగస్వామి .ఇది పిల్లల రక్షణకు అంకితం చేయబడింది. దేశవ్యాప్తంగా 418 జిల్లాల్లో 250 కి పైగా ఎన్జీవోలు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ లో భాగస్వామ్య సంస్థలుగా పనిచేస్తున్నాయి. జే ఆర్ సి బాల కార్మికులు, బాల్య వివాహం, పిల్లల లైంగిక వేధింపులు పిల్లల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా చురుకుగా పనిచేస్తోంది. చట్టపరమైన జోక్యం యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ కార్యక్రమం ద్వారా, జి ఆర్ సి గత రెండు సంవత్సరాలలో 85,000 మందికి పైగా పిల్లలను బాల కార్మికుల నుండి రక్షించడంలో సహాయపడింది మరియు 54,000 కంటే ఎక్కువ కేసులలో చట్టపరమైన చర్యలను ప్రారంభించింది.

రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు మరియు జిల్లా యంత్రాంగం అప్రమత్తత కారణంగా బాల కార్మికులను ఎదుర్కోవడంలో భారతదేశం యొక్క పనితీరు అనేక ఇతర దేశాల కంటే మెరుగ్గా ఉంది. ఈ సంస్థ ఇప్పటివరకు జిల్లాలో 406 బాల కార్మికులను రక్షించిందని మరియు వారి పునరావాసం కోసం కూడా కృషి చేస్తోందని ఆయన అన్నారు.నేరస్థులపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం ద్వారా బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. 18 సంవత్సరాల వరకు ఉచిత మరియు తప్పనిసరి విద్యను అందించడం, బాల కార్మికుల పునరావాస నిధిని ఏర్పాటు చేయడం, ప్రమాదకరమైన వృత్తుల జాబితాను విస్తరించడం, స్థానిక అవసరాల ఆధారంగా రాష్ట్ర-నిర్దిష్ట విధానాలకు స్థలం, సుస్థిర అభివృద్ధి లక్ష్యం 8.7 గడువును 2030 వరకు పొడిగించడం మరియు నేరస్థులపై త్వరితంగా మరియు కఠినంగా విచారణ జరపడం వంటి సమగ్ర విధాన సంస్కరణలకు కూడా ఆయన పిలుపునిచ్చారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ జాతీయ కన్వీనర్ రవికాంఐ ఎల్ ఓ మాట్లాడుతూ, "భారతదేశం ఐఎల్ఓ (అంతర్జాతీయ లేబర్ ఆర్గనైజేషన్) కన్వెన్షన్ 182 పై సంతకం చేసింది. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మార్పు చెందుటకు విద్యావంతులైన, నైపుణ్యాభివృద్ధి కలిగిన , బాల కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించడం ద్వారా మరియు చట్టపరమైన ప్రాసిక్యూషన్ యంత్రాంగాన్ని బలుపేతం చేయడం ద్వారా సాధ్యపడుతుందని వారు సూచించారు.

## గాడి తప్పిన విద్యా వ్యవస్థను చక్కబెట్టేదెవరు

### ఎబివిపి ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు దృహన్




**హైదరాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** గత పాలకుల పాలనలో విద్యావ్యవస్థ, యూనివర్సిటీలు మొత్తం నిర్వియం చేశారూ ప్రభుత్వ విద్య గాడితప్పిందని విద్యార్థులంతా ఏకమై గొంతెత్తి నినదించి పాలకులను కూలదోషి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశమిస్తే అందలమెక్కిన నాయకులు కూడా అదే తీరుగా కొనసాగుతున్నారు అని ఎబివిపి ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు దృహన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర సంవత్సర కాలం గడుస్తున్నపడికి ఇంకా విద్యా శాఖకు మంత్రిని నియమించకపోవడం దురదృష్టకరం. మంత్రివర్గ విస్తీరణ జరుగుతుంది కొత్త మంత్రులొస్తున్నారు అన్న తరుణంలో మా విద్యాశాఖకు ఈసారైనా మంత్రిని నియమిస్తారేమోనని కళలు కన్నది విద్యార్థి లోకం కానీ మా ఆశలు అడియాశలు చేస్తూ మరో సారి విద్యార్థుల ఆశలపై నీళ్ళు జల్లింది ఈ ప్రభుత్వం విద్యా కమీషన్ అనే పేరుతో ఓ కమీషన్ ని నియమించింది. కానీ వారు విద్యాశాఖ పట్ల చిత్తశుద్ధితో ఏనాడు పని చేసింది లేదు కావున ఇప్పడికైనా ప్రభుత్వానికి విద్య పట్ల చిత్తశుద్ధి ఉంటే విద్యాశాఖకు మంత్రిని నియమించి తమ చిత్తశుద్ధి చాటుకోవాలని లేని యెడలో రాష్ట్రమంతా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# విమాన ప్రమాద సంఘటన కలిచివేసింది

### మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి

**షాద్ నగర్, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం AI -171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిందనీ మీడియా ద్వారా ఈ సమాచారం తెలుసుకొని ఎంతో బాధగా అనిపించిందని తెలిపారు. ఈ ఘటనలో సిబ్బందితో సహా 242 మందితో ప్రయాణిస్తున్న ఈ విమానం విమానాశ్రయ సమీపంలో ఉన్న డాక్టర్ల హాస్టల్‌లోకి దూసుకెళ్లి కూలిపోయిందనీ



బిల్డింగ్ లో ఉన్న డాక్టర్లు కూడా చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ ప్యాసింజర్ విమానం భారత్ లోని అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిందనీ సాంకేతిక కారణాలవల్ల ఈ సంఘటన జరిగి ఉండవచ్చని ఏది ఏమైనప్పటికీ ఇంత పెద్ద ఘటన జరగడం భారతదేశాన్ని కాకుండా యావత్తు ప్రపంచాన్ని విషాదంలో ముంచిందని పేర్కొన్నారు. భారత ప్రయాణికులతో పాటు వివిధ దేశాలకు చెందిన ప్రయాణికులు ఈ దుర్ఘటనలు మృత్యువుపాలు కావడం ప్రజలు అందరినీ కంటతడి పెట్టిస్తుందని పేర్కొన్నారు. ఈ విమాన ప్రమాద ఘటనపై తాను ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. చనిపోయిన ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని అదేవిధంగా మృతి చెందిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విమాన ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

## మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలి


### మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి వెంకటేశ్వర్లు , చెదలు సత్యనారాయణ...



**హైదరాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ ప్రభుత్వం మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలని, నామినేటెడ్ పోస్టుల లో ప్రాధాన్యత పెంచాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం 33 జిల్లా అధ్యక్షులతో కలిసి తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ జల్లేపల్లి వెంకటేశ్వర్లు, మున్నూరు కాపు జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు, అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులతో కలిసి గురువారం తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ని హైదరాబాదులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని ఓకేనా వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపులు తెలంగాణ తొలి మలిదశ ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కాపుల పాత్ర బలమైనదని అన్నారు. కాపుల వినతికి పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ స్పందిస్తూ త్వరలో కాపులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు, రాష్ట్ర,జిల్లా నాయకులు , అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై 4 నుండి మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

### వాల్ పోస్టర్ ఆవిష్కరించిన చైర్మన్ సుంకిరెడ్డి




**కల్వకుర్తి, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కల్వకుర్తి నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజల కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరం జూలై 4 శుక్రవారం నుండి 14 సోమవారం వరకు కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడుతుంది. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల కోసం ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జూలై 4 నుండి 14 వరకు కొనసాగనున్న ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాలకు సంబంధించిన శస్త్రచికిత్సలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బీసా బాలరాజ్, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, నంబి ఇస్తారీ, విజేందర్ రెడ్డి, మధు, పరమేష్, వినోద్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఎముకరవి, ఐలెన్, మహేందర్, యువజన నాయకులు శివప్రసాద్, పర్షపాకుల రమేష్, మాలిక్ తదితరులు పాల్గొన్నారు. కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న ఈ శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీజేపీ నాగర్‌కర్నూల్ పట్టణ నూతన కమిటీ ఎన్నిక




**నాగర్‌కర్నూల్, జూన్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నాగర్‌కర్నూల్ పట్టణ బీజేపీ టౌన్ కమిటీకి కొత్త శకం ఆవిష్కృతమైంది. బుధవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పార్టీ జెండా ఆవిష్కరణతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టణ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా 45 మందితో కూడిన పూర్తి టౌన్ కమిటీని ఏర్పాటు చేశారు. వారధి సీను పటేల్‌ను ప్రధాన కార్యదర్శిగా, కొండ క్రింది జగదీశ్వర్ రెడ్డిని కార్యదర్శిగా నియమించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు హాజరై మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ అధ్యక్షులు ఎలిమే రాము, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. మండు వేసవిని తట్టుకుంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మండల స్థాయి నాయకులు, బూత్ కమిటీలు, శక్తి కేంద్రాల ప్రతినిధుల సమక్షంలో నూతన కమిటీ ఎంపిక పూర్తయింది. ఈ సందర్భంగా పట్టణంలో నెలకొన్న అనేక సమస్యలపై జిల్లా నేతలు గళమెత్తారు. రోడ్ల అస్తవ్యస్తత, వీధికుక్కల ఉన్మాదం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లీకేజీలు, ప్రభుత్వ ఆసుపత్రిలో వసతుల కొరత, కరెంటు సమస్యలు వంటివి ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై టౌన్ కమిటీ ప్రత్యేకంగా తీర్మానాలు చేపట్టినట్లు తెలిపారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ప్రభుత్వ పాఠశాలలే దేశాభివృద్ధికి పునాదులు

**ఎమ్మెల్యే ముఠా గోపాల్**




**చిక్కడపల్లి, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభ సందర్భంగా నల్లకుంట ప్రభుత్వ పాఠశాలలు నిర్వహించిన ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట యాత్రను స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలే దేశాభివృద్ధికి పునాదులనీ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే దేశభక్తితో అన్ని రంగాల్లో ముందుంటారని, ప్రభుత్వము అన్ని రకాల వసతులతో ఉచిత విద్యను అందిస్తుందన్నారు. అనేక పోటీ పరీక్షలు రాసి నియామకమైన ఉపాధ్యాయులు ఈ పాఠశాలల్లో బోధిస్తున్నారని, అందుకే అందుకే మండల స్థాయిలో పదవతరగతి పరీక్షల్లో మొదటి రెండు ర్యాంకులు (554,552 మార్కులతో) కైవసం చేసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా నాయకులు కడప సురేందర్, అనురాధ , శ్రీనివాసరెడ్డి, యూనిస్, హరీష్, మోసెస్, నేత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఉప విద్యాధికారి శ్రీ శ్రవణ్ కుమార్ గారు పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు మరియు రెండు జతల యూనిఫాం లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ నల్లకుంట పాఠశాల విద్యార్థులు ఈ సంవత్సరం పదో తరగతిలో మండల స్థాయిలో మొదటి రెండు ర్యాంకులు సాధించారని, అదే స్ఫూర్తితో వచ్చే సంవత్సరం కూడా విజయాలు సాధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ఉపాధ్యాయులు ముత్యాల రవీందర్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవానీ, సీనియర్ ఉపాధ్యాయులు ఎం. నర్సింహారెడ్డి లతో పాటు ఉపాధ్యాయులు కవిత, సుజిత, భాగ్యలక్ష్మీ, నాగమణి, దుర్గా, రమేష్ అనిల్ రెడ్డి, విమల, సంధ్యా రాణి, అనుపమ, ఉదయశ్రీ, అనిత గారలు, తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఉచిత లెర్నింగ్ లైసెన్స్ పంపిణీ





**ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 90 మందికి పైగా లబ్ధి**

**కల్వకుర్తి, జూన్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి మండలంలోని 24 గ్రామాల అభ్యర్థులకు ఉచితంగా లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేస్తూ ఐక్యత ఫౌండేషన్ ముందుకు వచ్చింది. బుధవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సంస్థ కార్యనిర్వాహక అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఒక నెల క్రితమే లైసెన్స్ మేళా ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గ్రామాల వారీగా లెర్నింగ్ లైసెన్స్‌లు అందించే ప్రక్రియలో భాగంగా ఈరోజు 90 మందికి పైగా అభ్యర్థులు లెర్నింగ్ పత్రాలు అందుకున్నారు. గత సంవత్సరం నిర్వహించిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో దరఖాస్తు చేసుకున్నవారిలో కొన్ని కారణాల వల్ల లైసెన్స్ పంపిణీ ఆలస్యమైందని, ఇప్పుడు మండలాల వారీగా పూర్తి చేయనున్నట్లు సుంకిరెడ్డి వివరించారు. ఈ సేవా కార్యక్రమం కొనసాగిస్తూ నియోజకవర్గంలో ప్రతి దరఖాస్తుదారునికి లైసెన్స్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. లెర్నింగ్ లైసెన్స్ అందుకున్న అభ్యర్థులు మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న ఐక్యత ఫౌండేషన్‌ను అభినందించారు. అవసరమైన సమయంలో ఉచితంగా లైసెన్స్ లాంటి మౌలిక సదుపాయం అందించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బీసా బాలరాజ్, గ్రామీణ నేతలు ప్రతాప్ రెడ్డి, నంబి ఇస్తారీ, విజేందర్ రెడ్డి, మధు, పరమేష్, వినోద్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఎముకరవి, ఐలెన్, మహేందర్, యువజన నాయకులు శివప్రసాద్, పర్వపాకుల రమేష్, మాలిక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గణేష్, శ్రీపతి, శేఖర్, శ్రీను తదితరుల సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్య

**-దామరచర్ల మండలం వీర్లపాలెంలో ఏరువాక పౌర్ణమి వేడుక**






**దామరచర్ల, జూన్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైతులకు ఇబ్బందులు లేకుండా వ్యవసాయాన్ని బలోపేతం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమిగా జరుపుకునే సంప్రదాయం అనుసరిస్తూ దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పొలంలో దుక్కి దున్ని ఏరువాకను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయనా "ఏరువాక పౌర్ణమి రైతుల పండుగ. ఇది ప్రకృతిని, భూమిని గౌరవించేందుకు ఒక గుర్తుగా నిలుస్తుంది. వర్షాకాలం ఆరంభంలో తొలకరి చినుకుల కోసం ఎదురు చూస్తూ రైతులు భూమిని పూజించి సాగు ప్రారంభిస్తారు. నాగలి, ఎద్దులు, వ్యవసాయ పరికరాలను పూజించటం ద్వారా ప్రకృతితో మన సంబంధాన్ని గుర్తు చేసుకుంటారు," అని తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం విస్తృతంగా చర్యలు తీసుకుంటోందని, ఉచితంగా విద్యుత్ సరఫరా, సాగునీటి అందుబాటు, పెట్టుబడి సాయం, పంటలకు మద్దతు ధర కల్పిస్తున్నామని వివరించారు. ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి దిశగా సాగేందుకు అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల నాయకులు, గ్రామస్థులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2 జీవిత ఖైదు శిక్షలు పడితే, అమలు ఎలా?

**విచారణకు సుప్రీంకోర్టు అంగీకారం**

**న్యూఢిల్లీ జూన్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఓ వ్యక్తికి రెండుసార్లు జీవిత ఖైదు శిక్షలు పడినపుడు, వాటిలో ఒకటి పూర్తయిన తర్వాత మరొకదానిని అమలు చేయవచ్చునా? అనే ప్రశ్నపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు గురువారం అంగీకరించింది. 2010లో జరిగిన జంట హత్యల కేసులో దోషికి పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు రెండు జీవిత ఖైదులను విధిస్తూ 2015లో తీర్పు చెప్పింది.తుది శ్వాస వరకు జైలులో ఖైదీగా ఉండాలని చెప్పేదే జీవిత ఖైదు అని, రెండు జీవిత ఖైదు శిక్షలను విధించడం నిష్ప్రయోజనకరమని తెలిపింది. శిక్ష తగ్గింపు, క్షమాభిక్ష వల్ల ఆ జీవిత ఖైదు శిక్షా కాలం తగ్గిపోతుందని గుర్తు చేసింది. అటువంటి పరిస్థితుల్లో శిక్ష అమలు ప్రారంభమవుతుందని పేర్కొంది.

# విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం

**-వెంకటయ్య గౌడ్**
**-విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు**
**-పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్**



**మహేశ్వరం,జూన్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.... ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం పాఠశాల పున :ప్రారంభం అయిన వెంటనే ప్రభుత్వం నుంచి పాఠశాలకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ మరియు దుస్తులు ముందుగానే రావడంతో ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ మరియు దుస్తులు ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను సన్మానించిన మందకృష్ణ మాదిగ సన్మానం



**హైదరాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ గురువారం తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాలువాతో సన్మానం చేశారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ,సామాజిక సమానత్వం,వికాస మార్గాలు వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

# రైతు కమిషన్ దృష్టికి సెరికల్చర్ విభాగం సమస్యలు

**సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కోదండ రెడ్డి**



**హైదరాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీఆర్కే భవన్‌లోని రైతు కమిషన్ కార్యాలయంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డితో సెరికల్చర్ శాఖ అధికారులు సమావేశమయ్యారు. సెరికల్చర్ అధికారులు గత దశాబ్ద కాలంగా విభాగం నిర్లక్ష్యానికి గురైందని వివరించారు. నియామకాలు జరగకపోవడం, నిధులు తగినంత కేటాయించకపోవడం వల్ల ఈ వ్యవసాయ రంగం తీవ్ర కష్టాలను ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. అంతేకాక, గత ప్రభుత్వంలో హార్టికల్చర్ విభాగంతో విలీనం చేయడం వల్ల సెరికల్చర్ సాగు మరింత సంక్షోభంలో పడిందని తెలిపారు. జిల్లాల స్థాయిలోనూ అధికారులు భారీగా తగ్గిపోవడం వల్ల రైతులకు అవసరమైన మార్గదర్శకత్వం అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పట్టుపురుగుల సాగు లాభదాయకంగా ఉన్నప్పటికీ, తగినంత ప్రోత్సాహం లభించకపోవడం గమనార్హమని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సెరికల్చర్ శాఖలో ఉద్యోగుల సంఖ్య కేవలం 60 మందిలి మాత్రమే ఉన్నట్లు తెలిపారు. కేంద్ర సిల్క్ బోర్డు ద్వారా నిధుల సమీకరణ సాధ్యమని, తెలంగాణలో సిల్క్ దుస్తుల డిమాండ్ ఎక్కువగా ఉండటంతో, సెరికల్చర్ విభాగానికి మరింత దృష్టి అవసరమని అధికారులు స్పష్టం చేశారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు గోపాల్ రెడ్డి, భవాని రెడ్డి, గడుగు గంగాధర్, సెరికల్చర్ విభాగం అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దృష్టికి సమస్యలను తీసుకెళ్లి, పరిష్కారం కోసం కృషి చేస్తామని కమిషన్ సభ్యులు వెల్లడించారు.

# ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవాలి

**– ఎమ్మెల్యే మల్ రెడ్డి**



**దండుమైలారం, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్** : జడ్.పి.హెచ్.ఎస్ దండుమైలారం పాఠశాలలో బడిబాట కార్యక్రమం సందర్భంగా పునఃప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి అనేక సౌకర్యాలను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వీటిని వినియోగించుకుని బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసి, పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. వారి భవిష్యత్తుకు బాటలు వేసేలా విద్యాబోధన కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, గురునాధ్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, ఇంచార్జ్ ఎంపిడివో జంగయ్య, ఎంఈవో హీర్యా నాయక్, ఎంఎన్వో శ్రీనివాస్, తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ్, మేఖల నర్సింహా, టీచర్లు శ్రీనివాస్, రామకృష్ణ, వెంకటేష్, వెంకట రమణ, లింగామయ్య, తిరుమలేష్, శ్రీదేవి, నివేదిత, సులోచన, అనిత, పుణ్యవతి, రామేశ్వరి, విజయ, సురేష్ బాబు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ శేషు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బస్సు పునర్ ప్రారంభం




**ఇబ్రహీంపట్నం,జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో ఇబ్రహీంపట్నం డిపో పరిధిలోని ఆర్టీసీ బస్సులు ఈరోజు పున: ప్రారంభం అయినట్లు పి అర్ సి ఫౌండేషన్ అధ్యక్షులు రవీంద్ర గుప్తా తెలిపారు ఈ అవకాశాన్ని విద్యార్థులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఇబ్రహీంపట్నం నుండి ఉదయం 5:50 నిమిషాలకు బయలుదేరి తాటిపర్తి కి వచ్చి , తాడిపర్తి నుండి 6:55నిమిషాలకు ఇబ్రహీంపట్నం బయలుదేరి బస్సు వెళ్తుంది . ఉదయం 8 ఇబ్రహీంపట్నం నుండి తాడిపర్తి, కూడా తాడిపర్తి నుండి యాచారం, కందుకూర్ బస్సు సౌకర్యం కలదు. మరియు 3:15 పిఎం ఇబ్రహీంపట్నం నుండి మిర్ ఖాన్ పేట వయా యాచారం (3:50 పిఎం) నందివనపర్తి, సింగారం. మిర్ ఖాన్ పేట నుంచి ఇబ్రహీంపట్నం వయా కుర్మిద్ద, తాడిపర్తి నానక్ నగర్,మేడిపల్లి, మల్కీజ్ గూడ యాచారం , ఇబ్రహీంపట్నం ఈ బస్సు సౌకర్యం ప్రజలు విద్యార్థులు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని పి ఆర్ జి ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్త తెలిపారు.

## గుజరాత్ విమాన ప్రమాదంపై బీజేపీ నేత తల్లోజు ఆచారి తీవ్ర దిగ్భ్రాంతి



**హైదరాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గుజరాత్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో ప్రయాణికులు, స్థానికులు, వైద్య విద్యార్థులు సహా పలువురు మరణించడంతో బీజేపీ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనపై మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని,క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ ఘటన బాధిత కుటుంబాలకు ఆత్మస్థైర్యం కలగాలని,పవిత్రమైన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో తల్లిదండ్రుల -ఉపాధ్యాయుల సమావేశం



**మంచాల, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంచాల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా మెగా తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు. తల్లిదండ్రులకు విద్యా విధానంపై అవగాహన కల్పిస్తూ,పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కన్వీనర్ ఝాన్సీ రాణి,ఇన్చార్జ్ హెచ్ఎం తుల్జారం,ప్రాథమిక ప్రధానోపాధ్యాయురాలు రూబియనా,ఏపీఎం శోభ,సీసీ వరలక్ష్మి,వి బి కే సువర్ణ,నోడల్ అసిస్టెంట్ ఆఫీసర్ కిషన్ నాయక్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌గా ప్రఫుల్ దేశాయి నియామకం

**కరీంనగర్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌గా ప్రఫుల్ దేశాయి బాధ్యతలు స్వీకరించారు. అదే సమయంలో, కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)గా అశ్విని తానాజీ వాకడే నియమితులయ్యారు. ఇప్పటివరకు కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న చాహత్ బాజ్పేయి ఇప్పుడు వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. నూతన బాధ్యతల్లోకి ప్రవేశించిన అధికారులకు అభినందనలు తెలుపుతూ, స్థానిక పరిపాలనలో మరింత అభివృద్ధిని సాధించాలని ప్రజలు ఆశిస్తున్నారు.


## పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో లక్ష మొక్కల కార్యక్రమం ప్రారంభం

**–తొలి మొక్క తన అధికారిక నివాసంలో నాటిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్**



**బంజారాహిల్స్, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పర్యావరణ పరిరక్షణలో మార్గదర్శకుడిగా నిలిచిన పద్మశ్రీ వనజీవి రామయ్య సేవలకు గొప్ప నివాళిగా, వాశ్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ ప్రజాపతి ఒక సంవత్సరంలో లక్ష మొక్కలు నాటాలని సంకల్పం చేశారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారిక నివాసంలో తొలి మొక్క నాటుతూ ప్రారంభించారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని తన ధర్మపురి నియోజకవర్గం నుంచి విస్తరించాలని మంత్రివర్గం అభిప్రాయపడ్డారు. ప్రకృతి మనుగడ కోసం సాగుతున్న ఈ ఉద్యమంలో కవి, గాయకుడు మిట్టపల్లి సురేందర్, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త జిఆర్కే రెడ్డి, ఎడ్యుజోన్ సీఈఓ గాజుల రవికుమార్ పాల్గొన్నారు. తెలంగాణను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దే లక్ష్యంగా చేపట్టిన లక్ష మొక్కల కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణకు కొత్తదారి చూపుతుందని వక్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## శాతవాహనలో నూతన ఎం. ఫార్మసీ కోర్సు




**కరీంనగర్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శాతవాహన విశ్వవిద్యాలయంలోని మానేరు డ్యాం పక్కన ఉన్న ఫార్మసీ కళాశాల ప్రాంగణానికి నూతన ఏం ఫార్మసీ కోర్సులు ఈ విద్యా సంవత్సరంలొ 2025- 26 ప్రారంభించడానికి ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపిందని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ తెలిపారు. ఎంతోకాలంగా నూతన కోర్సుల కొరకు ఎదురుచూస్తున్న విద్యార్థులు ఫార్మసీ కళాశాలలో ఫార్మకాలజి, ఫార్మాసిటిక్స్, ఫార్మసిటికల్ అనాలసిస్ విభాగాలలో 15 సీట్లు చొప్పున మొత్తం 45 సీట్లకు అడ్మిషన్స్ కి అనుమతి లభించింది. ఇదే కళాశాలలో ఫార్మసీ విద్యను అభ్యసించిన వారికి పీజీ కూడా ఇక్కడే చదువుకునేందుకు అవకాశం లభించడానికి మార్గం సుగుమవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా విచ్చేసిన ఉమేష్ కుమార్ కొత్త కోర్సులు తీసుకురావడానికి విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడపడానికి చేస్తున్న కృషిలో భాగంగా ఈ విద్యా సంవత్సరం నుండి లా కోర్స్, ఇంజనీరింగ్ కళాశాల మంజూరైన సంగతి తెలిసిందే. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరం కూడా కొన్ని సాంప్రదాయ, సాంప్రదాయేతర కోర్సులను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని కరీంనగర్ ని విద్యాపదంలో ముందుకు దూసుకువెళ్లడానికి నా శాయ శక్తుల కృషి చేస్తానని ఉపకులపతి తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా.శ్రీశైలం, రిజిస్ట్రార్ జాస్తి రవికుమార్ ని, ఉపకులపతి ఉమేష్ కుమార్ ని కలిసి అభినందనలు తెలియజేశారు.
బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాల నూతన అడ్మిషన్లు ప్రారంభం



**యాచారం జూన్ 12( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ,యూనిఫాం, మధ్యాహ్న భోజన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రధానోపా ధ్యాయురాలు ఉదయశ్రీ తెలిపారు. యాచారం మండలం మేడిపల్లి- నక్కర్త ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థుల కృషి చూసి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు . మేడిపల్లి మాజీ సర్పంచ్ బోడ క్రిష్ణ తన కుమారుడు నీ ప్రైవేట్ పాఠశాల నుండి తీసుకువచ్చి మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల చదువు నేర్పించాలని మేడిపల్లి పాఠశాలలు హెచ్ఎం ఉదయశ్రీ గార్కి 9వ తరగతి అడ్మిషన్ దరఖాస్తు చేసుకున్నారు మాజీ సర్పంచ్ బోడ క్రిష్ణ ను ఆదర్శంగా తీసుకుని మేడిపల్లి ZPHS ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ కు తీసుకోవాలి హెచ్ఎం ఉదయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా బోడ కృష్ణ మాట్లాడుతూ... హెచ్ఎం ఉదయశ్రీ వచ్చిన తర్వాత మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల చాలా అభివృద్ధి చెందింది అని కావున నా కుమారుడిని మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలు అడ్మిషన్ తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య తో పాటు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు , నోటుబుక్కులు, డ్రెస్సులు , మధ్యాహ్న భోజనం మరియు పూర్వ విద్యార్థులు దాతలు సహకారంతో టై బెల్ట్ అందజేస్తున్నట్లు తెలిపారు . డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాల తమ పిల్లలను అడ్మిషన్ తీసుకోవాలని ఈ సందర్భంగా బోడ క్రిష్ణ తెలిపారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్ పిఎసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

**– రమావత్ హిమావంత్ కుమార్**



**హైదరాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్ ఉప్పల్‌లో స్నేహ ఫ్రెష్ చికెన్ షాపు ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ యువ నేత రమావత్ హిమావంత్ కుమార్ పాల్గొన్నారు. యువత ఆర్థికంగా ఎదగాలి, ప్రభుత్వం వారి వృద్ధికి సహాయపడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రెడ్డి,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు బాణాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**- ఎమ్మెల్యే కసిరెడ్డి**

**ఆమనగల్, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. మైనారిటీల ఆర్థికాభివృద్ధికి, యువతకు ఉపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. ఆమనగల్ మండల కేంద్రంలోని కళ్యాణి గార్డెన్లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ మహిళా శక్తి పథకంలో భాగంగా, తలకొండపల్లి, మాడుగుల్, కడ్తాల, ఆమనగల్ మండలాలకు చెందిన 167 మంది ముస్లిం మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. అలాగే 46 మంది షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేద్ ఉల్లా



కోత్వాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సుస్థిర అభివృద్ధికి సంకల్పబద్ధంగా ముందుకెళ్తోందన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ఇందుకు ప్రధానం కావడాన్ని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం హామీల అమలుపై దృష్టి సారించిందన్నారు. మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేద్ ఉల్లా మాట్లాడుతూ, మైనారిటీ యువతకు ఉన్నత విద్య కోసం కార్పొరేషన్ ద్వారా విదేశీ విద్యాసహాయంతో పాటు పలు రకాల ఉపకారాలు అందించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు శిక్షణలతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించేందుకు నిరంతరం కృషి జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ ముదిరాజ్, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, ఆమనగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, తలకొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మాడుగుల్ మండల అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, వివిధ మండలాల నాయకులు, లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల మద్దతుతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది...

-అధికార పదవుల్లో తీరని అన్యాయం...
-ప్రెస్ క్లబ్ లో తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పూర్వ నల్గొండ డిసిఎంఎస్ చైర్మన్ జల్లేపల్లి ఆవేదన...

**హైదరాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల మున్నూరు కాపు అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జగిత్యాల జిల్లా మున్నూరుకాపు అధ్యక్షులు చదల సత్యనారాయణ తో కలిసి సోమాజిగూడ ప్రెస్ మీట్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జె.వి.ఆర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి మున్నూరు కాపులు కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా పనిచేయడం జరిగిందని, అదే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కూడా మున్నూరు కాపులను మొదటి, రెండవ స్థానాలలో గౌరవించడం జరిగిందని తెలంగాణ ఉద్యమంలో ముఖ్యపాత్ర వహించిన మున్నూరు కాపులకి తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత నూతనంగా తెలంగాణ రాష్ట్రానికి టిఆర్ఎస్ ప్రభుత్వం లోకి రావడం జరిగింది. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలు మున్నూరు కాపులకు అన్యాయం జరుగుతూనే వచ్చింది. ఆ ఉద్దేశంతోటే గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు




మున్నూరు కాపు ప్రజలు గత శాసనసభ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రావడానికి ముఖ్య పాత్ర వహించినారు. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సభాముఖంగా తెలియజేయడం జరిగింది. అయినప్పటికీ రాజకీయ కారణాలు సాంకేతిక లోపం తెలియదు కానీ మున్నూరు కాపులను అధికారిక పదవులకి నోచుకోకుండా ఆయినది హస్తం గుర్తుపై గెలిచిన వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి వస్తుందని తొలివిడత రెండో విడత తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపులు ఆశతో ఎదురు చూడటం జరిగింది. కానీ నిరాశ ఎదురైనది. కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపులు గ్రామస్థాయి నుంచి అత్యంత ఎక్కువ సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు ఉన్నారు. రేపు జరగబోయే స్థానిక సంస్థలలో స్థానికంగా పోటీ చేసే అభ్యర్థులు ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని మంత్రి పదవి రాకపోవడం కార్పొరేషన్ పదవులలో ప్రాధాన్యత లేక పోవడం గ్రామస్థాయి నుంచి అవమానంగా భావిస్తున్నారని, ఈ విషయాన్ని ఒక బీసీ బిడ్డగా కిందిస్థాయి నుంచి ఎదిగిన నాయకుడిగా మన ఊరు కాపులకు న్యాయం జరిగే విధంగా ప్రయత్నిస్తానని సీఎం కు కూడా మున్నూరు కాపుల న్యాయం చేయాలని ఆలోచన ఉన్నదని, వీలైనంత తొందరలో మీరు అడిగిన విషయాలను పరిష్కరించే ప్రయత్నం చేస్తాను అన్నందుకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు.

# 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే మహిళలకు 33% రిజర్వేషన్లు!

-జన, కులగణన పూర్తయ్యాక డీలిమిటేషన్
-ఆ తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు
-కేంద్ర ప్రభుత్వం యోచన
-జనాభా ప్రాతిపదికన పునర్విభజనను వ్యతిరేకిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు

**న్యూఢిల్లీ, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఇండియా టుడే టీవీకి గురువారం ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 2027లో దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ నిర్వహిస్తామని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత వారం ప్రకటించింది. మొట్టమొదటిసారి ఇందులో కులగణన కూడా భాగం కానున్నది. ఇది రెండు విడతలుగా జరగనున్నది హిమపాతం అధికంగా ఉండే



పర్వత ప్రాంతాలైన లద్దాఖ్, జమ్ము కశ్మీరు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాలలో 2026 అక్టోబర్‌లో, మిగిలిన రాష్ట్రాలలో 2027లో ఈ ప్రక్రియ జరగనున్నది. ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన నిర్వహించనున్నారు. రెండేళ్లలో జనాభా లెక్కల సేకరణ పూర్తవుతుందని, తాజా జనాభా గణాంకాల ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. 2023 సెప్టెంబర్‌లో పార్లమెంట్ ఆమోదం పొందిన నారీ శక్తి వందన్ అధినియం లేక మహిళా రిజర్వేషన్ బిల్లు, 2023కు అనుగుణంగా 33 శాతం రిజర్వేషన్ కోటా అమలు అవుతుంది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మూడింట ఒక వంతు సీట్లను మహిళలకు రిజర్వ్ చేయడానికి ఉద్దేశించిన ఈ చట్టం ఆమోదం పొందిన తర్వాత నిర్వహించే తొలి జనాభా లెక్కల సేకరణ ఆధారంగా అమలులోకి వస్తుంది.

**27 ఏళ్ల తర్వాత ఆమోదం**

దేవెగౌడ ప్రధానిగా ఉన్నపుడు 1996లో మొదటిసారి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు మారిన అనేక ప్రభుత్వాలను, చర్చలను వీక్షించి 27 ఏళ్ల తర్వాత ఎట్టకేలకు ఆమోదం పొందింది. ఈ చట్టంలో పొందుపరిచిన నిబంధనల ప్రకారం అమలులోకి వచ్చిన తర్వాత 15 సంవత్సరాల పాటు మహిళలకు రిజర్వ్ చేసిన స్థానాలలో ఎటువంటి మార్పులు ఉండవు.

# ఘోర విమాన ప్రమాదంపై ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి...



**హైదరాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ వద్ద చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ పయనమైన విమానం కొద్దిసేపట్లోనే ఒక కాలేజీ భవనంపై కుప్పకూలడం, ప్రయాణికులతో పాటు స్థానికులు, మెడికోలు మృతి చెందడం బాధాకరమని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరుగకుండా కేంద్ర ప్రభుత్వం అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

# శంషాబాద్ ఏ.సీ.పీ. శ్రీకాంత్ గౌడ్ ని కలిసిన సీనియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు...



**హైదరాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శంషాబాద్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ( ఏ.సి.పి.) గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ గౌడ్ ను తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి, మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినట్లు వెంకటేశ్వర్లు గురువారం హైదరాబాద్ లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం విచారకరం

**అహ్మదాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (AI171) 5 నిమిషాల్లో కూలిపోవడం దేశాన్ని విషాదంలోకి నెట్టింది. ఈ ఘోర ప్రమాదంలో 242 మంది, అందులో 20 మంది మెడికల్ విద్యార్థులు, మృత్యువాత పడటం తీవ్ర దిగ్భ్రాంతికరం. సాంకేతిక లోపమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త నీల రవీందర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రైవేట్ స్కూళ్లలో విద్యా వాణిజ్యంపై చర్యలు తీసుకోవాలి

**రంగారెడ్డి, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**



ప్రైవేట్ విద్యాసంస్థల్లో బుక్స్, స్టేషనరీ విక్రయాలు చట్ట విరుద్ధమని, అటువంటి స్కూళ్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సీజ్ చేయాలంటూ తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ మండలంలోని కొన్ని ప్రైవేట్ స్కూళ్లు హైకోర్టు స్టే తెచ్చుకుని పేద ప్రజల నుండి లక్షల రూపాయలు దోచుకుంటున్నాయంటూ ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లగా, ప్రైవేట్ స్కూళ్లలో బుక్స్, స్టేషనరీ విక్రయాలు నిషేధిస్తూ గైడ్‌లైన్స్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ మండల ఎంఈఓ తక్షణమే నిబంధనలు ఉల్లంఘించే స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని,స్కూళ్లను సీజ్ చేయాలని విద్యార్థి సంఘం కోరుతోంది. ఈ కార్యక్రమంలో యాదగిరి, రమేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.


# కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ దే...

-కేసీఆర్ కు భారతరత్న ప్రకటించాలి: ఎంపీ వద్దిరాజు
-వ్యవసాయాన్ని, రైతన్నలను గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ ను కాళేశ్వరం కమిషన్ విచారించడం తీవ్ర అభ్యంతరకరం: ఎంపీ వద్దిరాజు



**రాయచూరు, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్ నిర్మించి బీడు వారిన రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును భారతరత్న పురస్కారంతో గౌరవించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు భిన్నంగా కాంగ్రెస్ పాలకులు కమిషన్ ఏర్పాటు చేసి కేసీఆర్ ను విచారించడం అక్రమం, అన్యాయం, తీవ్ర అభ్యంతరకరమన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ రికార్డ్ సమయంలో నాలుగేళ్లలోనే పూర్తి చేయించి 2కోట్ల 42లక్షల ఎకరాలకు సమృద్ధిగా నీళ్లిచ్చి చెరువులు, కుంటలు నింపి, భూగర్భ జలమట్టాలను బాగా పెంచి రాష్ట్రాన్ని ఆకుపచ్చగా తీర్చిదిద్దారని ఎంపీ రవిచంద్ర వివరించారు. సమైక్య రాష్ట్రంలో దండుగ అనుకున్న వ్యవసాయాన్ని తెలంగాణ సాధించాక కేసీఆర్ ఆచరణలో పండుగ చేసి నిరూపించారని ఎంపీ వద్దిరాజు తెలిపారు. రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతుల కష్టాలను కడతేర్చి దేశానికి ఆదర్శంగా నిలిచిన కేసీఆర్ ను భారతరత్న పురస్కారంతో గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా కర్ణాటకలోని రాయచూరులో గురువారం జరిగిన ముగింపు ఉత్సవాలకు ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు సీ.విఠల్, సర్ధార్ పుటం పురుషోత్తమ రావు, రౌతు కనకయ్య, ఆకుల రజిత్ కుమార్, మరికల్ పోత సుధీర్ కుమార్, ఊసా రఘు, దివి రాంకుమార్ తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాయచూరు మున్నూరుకాపు సమాజం అధ్యక్షులు బెల్లం నర్సారెడ్డి, ముంగారు సాంస్కృతిక రాయచూరు అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డిల ఆధ్వర్యాన నాలుగు రోజుల పాటు ఈ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఎంపీ రవిచంద్ర,ఆయన సన్నిహితులు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసి ఎడ్ల పందేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కాపులం అంటే కష్ట జీవులమని, రైతు బిడ్డలమని, అన్నదాతలమని చెప్పారు. మున్నూరుకాపు,బలిజ,కాపు,తెలగ, తూర్పు కాపు,ఒంటరి అనే వేర్వేరు పేర్లతో పిలువబడుతున్న మనమందరం అన్నదమ్ముల పిల్లలమేనని పేర్కొన్నారు. మనం దేశంలో గణనీయమైన సంఖ్యలో ఉన్నామని, వచ్చే ఏడాది జరిగే జనగణన-కుల గణన సందర్భంగా మున్నూరుకాపు అని తప్పనిసరిగా నమోదు చేసుకుందామన్నారు. మన పిల్లల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దుకుంటూ వ్యాపార, రాజకీయ రంగాలలో కూడా ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. మున్నూరుకాపులం ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ, పరస్పర సహకారంతో రాజ్యాధికారం దిశగా వడివడిగా అడుగులేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉండడం, సరళీకరణ విధానాలతో పెట్టుబడులు తరలివచ్చి హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెందిందని తెలిపారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా 25 ఏండ్ల నుంచి ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్న పాపారెడ్డికి తెలంగాణ మున్నూరుకాపు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని, ఇదేవిధంగా మరో 25 సంవత్సరాలు జరుపుతూ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు. పాపారెడ్డి, నర్సారెడ్డిలు రవిచంద్ర, విఠల్, పురుషోత్తమ రావు, కనకయ్య, రజిత్ కుమార్, సుధీర్ కుమార్, రఘు, రాంకుమార్, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్, భేతి శ్రీధర్, కొట్టే వెంకట నారాయణ తదితర ప్రముఖులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్ల పోటీలలో విజేతలుగా వాటి యజమానులకు ఎంపీ వద్దిరాజు, పాపారెడ్డిలు నగదు బహుమతులు అందజేశారు. ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో చౌకీమఠ్ జగద్గురు సిద్ధలింగ మహాస్వామి, స్థానిక ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్, గద్వాల శాసనసభ్యులు కృష్ణమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకేటి శ్రీహరికి ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సన్మానం



**అచ్చంపేట, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ పశువర్ధక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వాకేటి శ్రీహరికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఘనంగా సన్మానం చేశారు. బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పుష్పగుచ్ఛం అందజేస్తూ, మంత్రి శాలువాతో అభినందనలు అందుకున్నారు.


## తాండ్రలో భూభారతి రెవెన్యూ సదస్సు



**కల్వకుర్తి, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భూభారతి అమలులో భాగంగా తాండ్ర గ్రామ రైతు వేదిక వద్ద కల్వకుర్తి తాసిల్దార్ ఇబ్రహీం ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయి తి విజయ్ కుమార్ రెడ్డి,గ్రామ పెద్దలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు. భూసమస్యలు, రెవెన్యూ వ్యవహారాలు వంటి అంశాలపై స్పష్టత ఇవ్వడంతో పాటు, రైతులకు విజ్ఞప్తులు, మార్గదర్శకాలు అందించేందుకు ఈ సదస్సు దోహదపడిందని నాయకులు తెలిపారు.

## కల్వకుర్తిలో నేడు భూభారతి రెవెన్యూ సదస్సులు

**కల్వకుర్తి,జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలోని రైతువేదికలో నేడు భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తామని తాసిల్దార్ ఇబ్రహీం పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు భూ సమస్య కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ



**కల్వకుర్తి,జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి మండల పరిధిలోని గూడూరు గ్రామంలో, ఉప్పల చారిస్టబుల్ ట్రస్ట్ చైర్మన్ . మరియు తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాశరావు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దార మోనిగణేష్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మయ్య, పోతరపల్లి కృష్ణయ్య, పోతుగంటి నాగేంద్రం, బీరప్ప, నాగయ్య, రాములు, ఆశ వర్కర్లు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి మార్గదర్శి మోదీ పాలన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి





**కరీంనగర్, జూన్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేశ ప్రజల కోసం విశ్వాసంతో సాగుతున్న ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు 11 ఏళ్లు పూర్తైన సందర్భంగా, దేశ వ్యాప్తంగా వేడుకలు నిర్వహించగా, కరీంనగర్ లో ఈ రోజు కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ పాలన దేశానికి దిక్సూచిగా నిలిచిందని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అభిప్రాయపడ్డారు. గత పదకొండు సంవత్సరాలుగా దేశాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న మోదీ నేతృత్వం దేశ ప్రజల్లో అపార విశ్వాసాన్ని చేకూర్చిందన్నారు. 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' అనే నినాదంతో అన్ని వర్గాలను కలుపుకుని, సమతుల్య అభివృద్ధికి ప్రధాని కృషి చేశారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగమించిందని స్పష్టంగా తెలిపారు. వైద్య, ఆరోగ్య రంగాల్లో ఎయిమ్స్ లాంటి అత్యాధునిక కేంద్రాలు, రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా చేపట్టిన చర్యలు, అంతరిక్ష పరిశోధనలో చంద్రయాన్ విజయాలు, వ్యవసాయరంగానికి వరాల వర్షంగా నిలిచిన పథకాలు దేశాభివృద్ధికి ప్రతీకగా నిలిచాయని వివరించారు. ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాలు, వంతెనలు, ఎక్స్‌ప్రెస్‌వేలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి మోదీ పాలనలో అపూర్వ పురోగతి సాధ్యమైందన్నారు. తెలంగాణకు కేంద్రం భారీగా నిధులు మంజూరు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని సమర్ధవంతంగా వినియోగించ లేకపోయాయని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ఎలా ప్రజలను మోసగించిందో, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందన్నారు. వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న పాలకులపై ప్రజలు త్వరలో గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ పాలిత రాష్ట్రాల్లో కేంద్రంతో సమన్వయంతో అభివృద్ధి పరుగులు పెడుతుంటే, తెలంగాణ మాత్రం ప్రతిసారీ రాజకీయ దురుద్దేశాలతో కేంద్రాన్ని విమర్శించడం మినహా చేయడంలేదన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే కారా?నాలు, ఎంఎంటీఎస్, నేషనల్ హైవేలు వంటి ప్రాజెక్టులు కేంద్రం తరపున మంజూరైనా రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుతో అవి నత్తనడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోదీ పాలనపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్‌ను తల్లోజు ఆచారి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మోదీ ప్రవేశపెట్టిన పథకాలు, దేశానికి అందించిన సేవలు, పాలనలో కనిపించే పారదర్శకతపై నిపుణులు ప్రదర్శన ఇచ్చారు. మోదీ నాయకత్వంలో వచ్చే దశాబ్దం భారతదేశాన్ని వికసిత దేశంగా మారుస్తుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, మాజీ మేయర్ సునీల్ రావు, గీత మూర్తి, బంగారు రాజేంద్ర ప్రసాద్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీనారాయణ, మాడ వెంకటరెడ్డి, కన్నబోయిన ఓదెలు, గుజ్జుల శ్రీనివాస్, వాసాల రమేష్, బండ రమణారెడ్డి, చొప్పరి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## నేడు సీపీగెట్ నోటిఫికేషన్

**హైదరాబాద్, జూన్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్రవ్యాప్తంగా ఎంఏ, ఎంఎస్సీ, ఎంకామ్, ఎంఈడీ, ఎంపీఈడీ ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ పోస్ట్ గ్రాడ్యుయెట్ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే టీజీసీపీజీఈటీ-2025 ఎంట్రన్స్ పరీక్ష నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి శుక్రవారం విడుదల చేయనున్నది. ఈ మేరకు గురువారం టీజీసీపీజీఈటీ-2025 కన్వీనర్ ప్రొఫెసర్ పాం దురంగారెడ్డి ఒక ప్రకటన విడుల చేశారు.రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి, ప్రొఫెసర్ కుమార్ మొలుగరామ్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు వెల్లడించారు. ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, వీరనారి చాకలిఐలమ్మ, జేఎన్టీయూల పరిధిలో నోటిఫికేషన్ విడుదల వెలువడనున్నదని స్పష్టంచేశారు.